నిజ ప్రతి:-

కలెక్టరు వారి కార్యాలయము, అనంతపురం.

ఆర్.సి. నెం. ఎ4/4456/2009 తేది: 10-08-2009.

## పర్యూలరు

విషయం:- గ్రామ సమాచార వ్యవస్థ - అనంతపురం జిల్లా - గ్రామ సమాచార అధికారి నియామకం - రిజిష్టరు తయారు చేయుట - గురించి.

సూచిక:- ఈ కార్యాలయపు ఆర్.సి.నెం. ఎ4/4456/2009, తేది: 07-08-2009.

###

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలుపరుస్తున్న ఎన్నో పధకాలు ఎలాంటి రహస్యాలకు తావివ్వకుండా, ప్రజలందరికీ తెలియజేయడానికి గ్రామ సమాచార వ్యవస్థను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగినది.

సమాచార వ్యవస్థలో భాగంగా ప్రజలకు మరింత చేరువలో అర్హులైన ప్రజలందరికీ, వివిధ పధకాల క్రింది లబ్ది చేకూర్చడానికి ఈ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. అందులో వ్యవసాయ భూమి పంపిణీ, రేషన్‌కార్డు వివరములు, పెన్షన్ సౌకర్యం, ఉపాధి హామీ, పక్కాగృహాల, ఆపద్బంధు, ఆరోగ్యశ్రీ, బాలికల సంరక్షణ పధకము, స్కాలర్‌షిప్‌లు, వ్యవసాయ పనిముట్లు, జాతీయ కుటుంబ సంక్షేమ పధకం, అమరా మొదలగు వివరాలు, గ్రామ సమాచార అధికారి విధిగా సంబంధిత పుస్తకంలో నమోదు చేయాలి. మరియు సంబంధిత సమాచారం ఎవరైనా గ్రామానికి వచ్చినపుడుగానీ, ఎవరైనా అడిగినపుడుగానీ, పూర్తి సమాచారం "గ్రామ సమాచార అధికారి " వద్ద లభ్యంగా వుండే విధంగాను, అందుకు ప్రతి గ్రామ పంచాయితీకి ఒక గ్రామ సమాచారం అధికారిని (గ్రామ రెవిన్యూ అధికారిగాని (లేదా) పంచాయితీ సెక్రటరీ గానీ అంగన్‌వాడీ వర్కర్‌గాని (లేదా) అర్హుడైన గ్రామనౌకరుగాని) నియమించవలసిందిగా తహశీల్దారు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగార్లను సూచికలోని లేఖలో ఆదేశించడం జరిగింది.

సబ్ కలెక్టరు, పెనుకొండ, అలాగే రెవిన్యూ డివిజనల్ అధికారి, అనంతపురం మరియు ధర్మవరం వారు, వారి డివిజన్ల పరిధిలోని గ్రామ సమాచార అధికారులకు, ఏ విధంగా సమాచారాన్ని సేకరించాలి?, రిజిష్టరులో వివరాలు ఎలా నమోదు చేయాలి? అదే వివరాలు తెలియజేస్తూ తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా కోరడమైనది. అదే విధంగా జిల్లా/డివిజన్/మండల స్థాయి అధికారులు ప్రభుత్వ పరంగా కుటుంబ /వ్యక్తిగత ప్రయోజన పధకాలు మంజూరు అయినప్పుడు ఆ వివరాలన్నింటినీ సంబంధిత గ్రామ సమాచార అధికారికి విధిగా తెలియజేయవలయును. ఆ వివరాలు ఎప్పటికప్పుడు రిజిష్టరులో నమోదు చేయించి, రిజిష్టరులో తయారు చేయించాలి.

ఇది జిల్లాలో చేపట్టిన ఒక బృహత్తర కార్యక్రమము. అందరూ తగు విధంగా తోడ్పాటు అందించి, గ్రామ సమాచార వ్యవస్థ పకడ్బందీగా, ప్రణాళికాబద్ధంగా, వివరాలన్నీ అందరికీ, అన్నివేళలా అందుబాటులో ఉండేవిధంగా తీర్చిదిద్దవలసిందిగా కోరడమైనది.

సం/- యం. సుదర్శన రెడ్డి,
కలెక్టరు తరపున,
అనంతపురం.

//నిజ ప్రతి//

పరిపాలనాధికారి

జిల్లా లోని అందరు రెవిన్యూ డివిజనల్ అధికారులకు.
జిల్లా లోని అందరు తహశీల్దార్లకు.
జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు.
నకలు జిల్లా కలెక్టరు / జాయింట్ కలెక్టరు క్యాంపు క్లర్కులకు.

గ్రామము పేరు: మండలము పేరు:

## గ్రామ సమాచార వ్యవస్థ

## లబ్ధి పొందిన ప్రభుత్వ పథకాల వివరములు

| క్రమ సంఖ్య | కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల వివరములు మరియు చిరునామా | వ్యవసాయ భూమి పంపిణీ (బంజరుభూమి) | | రేషన్ కార్డు వివరములు | పెన్షన్ (వృద్ధాప్య / వైదవ్య / వికలాంగుల) | యన్. ఆర్. ఇ. జి. యస్. | | పక్కా గృహముల వివరములు | ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సర్వే నెంబరు | విస్తీర్ణము | | | పొందిన పనిదినాలు | పొందిన వేతనం | | |
| 1 | 2 | 3A | 3B | 4 | 5 | 6A | 6B | 7 | 8 |
| | | | | | | | | | 1. జాతీయ కుటుంబ ప్రయోజన పథకము. |
| | | | | | | | | | 2. ఆపద్బంధు. |
| | | | | | | | | | 3. ఆడపిల్లల సంరక్షణ పథకము. |
| | | | | | | | | | 4. రాజీవ్ ఉద్యోగశ్రీ |
| | | | | | | | | | 5. ముఖ్యమంత్రి సహాయనిధి. |
| | | | | | | | | | 6. పండ్లమొక్కలు / డ్రిప్ / స్ప్రింకర్ల సరఫరా |
| | | | | | | | | | 7. వ్యవసాయ పనిముట్లు. |
| | | | | | | | | | 8. స్కాలర్‌షిప్‌లు. |
| | | | | | | | | | 9 భూమి అభివృద్ధి పథకము (ఇందిర ప్రభ) |
| | | | | | | | | | 10. అమరా (ఆమ్ ఆద్మీ భీమా యోజన) |